# ఆవేదనలో ఆంతర్యం

పాలకూర సీతాలత

ఆదిశేషుడు డిగ్రీ తీసుకుని కూడా ఉద్యోగం దొరకని క్లిష్ట పరిస్థితుల్లో కిరాణా కొట్టు పెట్టుకుని రోజులు గడుపుతున్నాడు. నాకు ఆ అదృష్టంకూడా లేదు. పగలల్లా ఉద్యోగ ప్రయత్నాలు చేసి సాయంత్రంపూట ఏమీ తోచక తరుచు వెళ్ళి వాడి దుకాణంలో కూర్చుంటాను. వాడు నా స్నేహితుడే. వాడు, నేను కలిసే ఆ డిగ్రీ చదువు అఘోరించాం.

ఆ రోజు సాయంత్రం కూడా నేను వాడి దుకాణంలోకి వెళ్ళాను.

"రారా సోముడూ.." అన్నాడు.

నవ్వుతూ వెళ్ళి కూర్చున్నాను. ఒకరిద్దరికంటే ఎక్కువమందిలేరు. నాతో మాట్లాడుతూనే వాళ్ళకు కావాల్సిన సామాన్లు తూచి పొట్లం కట్టి ఇస్తున్నాడు.

నేను చొరవగా యాలకుల డబ్బా తీసుకుని ఒకటి నోట్లో వేసుకున్నాను.

కస్టమర్స్ ఎవ్వరూ లేకపోవడంతో వాడూ ఫ్రీగా కూర్చున్నాడు.

"అన్యాయం.. మోసం.. దగా.." అన్నాడు.

మబ్బులు లేకుండా వర్షం వచ్చినట్లు వీడు సందర్భం ఏమిటో తెలియకుండా అలా మాట్లాడటం నాకు ఆశ్చర్యం కలిగించింది.

"ఏమైందిరా నీకు.. ఏమిటి విషయం?" అన్నాను.

చిన్నగా నిట్టూర్చాడు వాడు. నోరు విప్పకుండా ఎటో చూస్తూ ఏదో ఆలోచించసాగాడు. నేను మాత్రం ఈ సస్పెన్స్ ఎంతకని భరించను?

అందుకే మళ్ళీ అడిగాను.

"ఒక విషయం గురించి కాదు నేను చెప్తున్నది. దేశంలో ప్రతిమూలా ఇలాగే వుంది. ఏ వ్యవహారం తీసుకున్నా ఇదే దర్శనం ఇస్తోంది. ఒళ్ళు మండిపోతోంది..." అన్నాడు.

ఎండు మిరపకాయలు ఎవరికైనా తూచి ఇచ్చావా? అలా అయితే చెయ్యి మండాలికానీ.. ఒళ్ళంతా ఎందుకు మండడం?" అన్నాను.

నా జోక్‌కి వాడు నవ్వలేదు. పైగా మరింత మండిపడ్డాడు.

'హు..నువ్వు కూడా నా ఆవేదన అర్థం చేసుకోలేకపోతున్నావు" అన్నాడు బాధగా.

వాడి పలుకుల్లో నాకు ఒకరమైన సిన్సియారిటీ కనిపించింది.

"అదికాదురా ఆదిశేషూ.. ఇలా తల తోక లేకుండా మాట్లాడినందుకే జోక్ చేశాను. అసలు విషయం ఏమిటి చెప్పు?"

వాడు మరొకసారి నిట్టూర్చాడు.

"ఏ మోసమూ చెయ్యకుండా, ఏ తప్పుపనికీ తలవంచకుండా బ్రతుకు గడుపుతున్నవాళ్ళు ఎవరైనా ఉన్నారా?" అడిగాడు.

నేను ఆలోచించాను. నిజమే. ఏ రంగంలో చూసినా ఈ అవినీతి అన్నది ఉన్నది.

అందుకే వాడి ప్రశ్నకు జవాబు చెప్పడానికి కొంచెం జంకాను.

"మనిషికి ముఖ్య అవసరం తిండి.. దానిగురించి ఆలోచించు. ధాన్యం లేదా బియ్యం అమ్మకంలో ఎన్ని అవకతవకలు? ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, రేషనింగు అధికారులు, మిల్లులవాళ్ళు ఎన్నెన్నో ఘోరాలు చేసి తమ కడుపులు నింపుకోవడంలేదు?"

నిజమే. తలవంచుకున్నాను.

వ్యాపారస్తుల్ని తీసుకో.. వాళ్ళూ అంతే. ఏదోరకంగా నాలుగు డబ్బులు మిగుల్చుకోవాలి. కల్తీచేసో.. దొంగతూకం తూచో.. సామాను దాచేసో.."

"అవున్నా నువ్వు నిజమే చెప్పావు.." అన్నాను.

"ఇకపోతే ఉద్యోగస్తులు.. ఏ ఆఫీసుకి వెళ్ళినా పనిజరగదు. అన్ని చోట్ల నత్తనడకే.. చేతిలో డబ్బు పడితే మాత్రం కుందేలు వేగం.. అది లోన్లు శాంక్షన్ చేసేది కావచ్చు.. పర్మిట్లు ఇచ్చేది కావచ్చు.. ఏ ఆఫీసు అయినా ఇదే ధోరణి. ఆఫీసుల చుట్టూ కాళ్ళకు బలపాలు కట్టుకుని తిరిగే ప్రజల గోడు ఎవరికి కావాలి?"

వాడి ముఖంలోకి చూశాను.

ఆఖరికి టైమ్‌పాస్ కోసం సినిమాకు వెళ్ళినా అక్కడ కూడా బ్లాకు.. సినిమా నటులు బ్లాకులో డబ్బు తీసుకోవడం.. ఇల్లు కట్టుకుందామంటే మునిసిపల్ ఆఫీసులో.. కరంట్ పెట్టించుకుందామంటే ఆ ఆఫీసులో... ఇలా ప్రతిచోటా..."

ఆదిశేషుడు చెప్పేది పూర్తిగా నిజం. కాదని ఎవరూ అనలేరు.

"అలా తయారయ్యాయిరా రోజులు.." అన్నాను చిన్నగా ఏం అనాలో తెలియక.

ఒంట్లో బాగోక హాస్పిటల్‌కు వెళితే అక్కడా అడ్డదార్లు.. రోగి చచ్చిపోతున్నా ఎవరికీ పట్టదు.. వాడు ఆప్తబంధువైపోతాడు. వాళ్ళకు సంతోషం కలిగిస్తే.."

నేను ఏం మాట్లాడలేదు. అపుడే ఎవరో కస్టమర్ వచ్చాడు కిరోసిన్ కావాలని. కొట్టుముందు డబ్బావుంది. అతనికి కిరోసిన్ ఇచ్చి డబ్బు తీసుకున్నాడు ఆదిశేషుడు.

"మనసు ప్రశాంతంగా వుంచుకునేందుకు గుడికి వెళ్ళినా ఇదే తీరు.. దేవుడి దర్శనంకోసం కూడా అడ్డదార్లు.. దేముడి పేరు చెప్పి స్వలాభం చూసుకోవడం.. ఛీ.."

ఈ రోజు వీడికి ఏమైంది? అందర్ని వరసగా దుయ్యబడుతున్నాడు.

"ప్రయాణం చేసే రైళ్ళలో అక్కడా ఉంది ఈ జబ్బు. తిన్నగా పోదామని అనుకున్నవాడికి అడుగడుగునా గండాలే. రైల్లో సీటు కావాలంటే మామూలుగా దొరకదు.. టి.సీ చేతిలో సొమ్ము పడేస్తే లగేజి కొట్టక్కర్లేదు. లేకపోతే నానా యాగీ చేస్తాడు. బస్సుల్లో కూడా అంతే కండక్టరు, ప్రయాణికుడు సొమ్ము మిగుల్చుకుని ప్రభుత్వానికి నష్టం తెస్తున్నారు.."

"ప్చ్.. ఏంచెయ్యగలం మనం?" అన్నాను నిట్టూర్చుతూ.

"ఇకపోతే మిగతా మోసాలు లెక్కలేదు. వాడిని

## కథ వెనుక కథ

ఏ రంగంలో చూసినా అవినీతి పేరుకుపోయి కొట్టొచ్చినట్లు కనపడుతోంది. ఈ సమాజం కాన్సర్ రోగిలా తయారయ్యింది. దీనికి మందులేదు. ప్రతిఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకుని నీతిగా ప్రవర్తించాలని వారికి వారు నిర్ణయించుకుంటే తప్ప వాళ్ళను ఎవరోవచ్చి బాగుచెయ్యలేరు.

హైదరాబాదులో నాకు తెలిసిన ఒక చుట్టాలబ్బాయి వున్నాడు. నిరుద్యోగి. యువకుడు. సమాజంలో పేరుకుపోయిన అవినీతిని దుయ్యబడుతూ ఉండేవాడు. తర్వాత అతనికి కండక్టర్ ఉద్యోగం వచ్చింది. నిరుడు సమ్మర్లో నేను కోటిలో బస్సు ఎక్కుతుండగా అతను నన్ను గుర్తించకుండా నా దగ్గర పదిపైసలు చిల్లర కొట్టేయాలని ప్రయత్నించాడు. ఆ తర్వాత తీరిగ్గా నా ముఖంలోకి చూసి నాలుక కొరుక్కుని తిరిగి ఇచ్చేసాడు. ఆ సాయంత్రమే మా ఇంటికి వచ్చి కలిశాడు. 'ఎప్పుడొచ్చావు ఊర్నించి? ఎన్నాళ్ళుంటావు?' అంటూ కుశలప్రశ్నలు వేశాడు. అవన్నీ పట్టించుకోకుండా తిన్నగా రంగంలోకి దిగాను. 'అవినీతిని విమర్శించిన నువ్వు అలా ఎందుకు ప్రవర్తించావు?' అన్నాను. ఈ కథలో ఆదిశేషుడు ఇచ్చిన జవాబు ఇచ్చాడు. ఆశ్చర్యపోయాను.

మనకు ఇప్పుడు కావాల్సింది ఆదిశేషుడు లాంటివాళ్ళు కారు. కథలు, హరికథలు చెప్పినంత మాత్రానా మనుషులు మారిపోతారని కాదు.గానీ.. ఆదిశేషుడు లాంటివాళ్ళ సంఖ్య పెరక్కపోతే అదే నయం. అదే నా చిన్న కథకు సార్థకం.

—పాలకూర సీతాలత

నమ్మించి, పేడిని నమ్మించి రకరకాల కథలు చెప్పి డబ్బు సంపాదించేస్తారు. ఏదన్నా సరకు అమ్ముదామంటే భయం.. కొందామంటే భయం.. రోడ్డుమీద నడవాలంటే భయం.. అవునా?''

కాదని ఎలాగ అనగలను?

''అవు న్నా.. మాబాగా చెప్తున్నావు..'' అన్నాను వాడిని మెచ్చుకుంటూ.

''అ క్రమంగా పరాయి దేశం సరుకు తీసుకొచ్చి స్మగ్లింగ్.. కొనేవాడికి దురద.. అమ్మేవాడికి సరదా.. అంతేకాదు.. ఈ వ్యవహారం అరికట్టవలసిన పోలీసులు కూడా దొంగలతోచెయ్యి కలిపి.. భాగస్వాములై.. ఛీ.. ఒళ్ళుమండుతోంది..'' అన్నాడు.

అపుడే ఎవరో వచ్చి ఒక కిలో ఎండు మిరపకాయలు ఇయ్యమన్నారు. ఆ మండుతున్న వంటితోనే వెళ్ళి ఆపని చేసి వచ్చాడు.

''దైవభక్తి, పాపభీతి నశించాయి.. లేకపోతే ఆ దేముడి విగ్రహాల్నే పరాయిదేశానికి తరలించే సాహసం చేస్తారా?? ఎన్నెన్ని రకాల ఘోరాలు.. మనిషిలో పశుత్వం వస్తోంది. ఆలోచన నశిస్తోంది. ఇవన్నీ తలుచుకుంటే గుండెలు బద్దలవుతున్నాయి. ఆవేదన కలుగుతోంది. ఈ ఆవేదనకు దూరం అయ్యే మార్గంలేదా?''

ఆ ప్రశ్న వాడు నన్ను అడుగుతున్నాడా లేక మామూలుగా తన వాగ్ధోరణిలో అనేశాడా?

''చెప్పరా చెప్పు.. ఈ ఆవేదనకు దూరం అయ్యేది ఎలాగ?''

''బాగుంది.. నేనేం చెప్పను? ఆ మార్గం ఏమిటో నాకు ఏం తెలుసు''?

రెండు నిముషాలు కళ్ళు మూసుకుని వెనక్కు జార్లపడ్డాడు. ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తోచింది. కళ్ళు తెరిచాడు.

''యస్.. దొరికింది..'' అన్నాడు.

''ఏమిట్రా?''

''ఈ ఆవేదనకు దూరంకాగల ఉపాయం...''

''నిజంగా.. ఏమిటే.. ఇప్పుడు నువ్వు చెప్పిన ఈ ఘోరాలన్నింటినీ నువ్వు ఆపించగలవా.. ఒక్కడివీ.. ఎవరి సహాయంలేకుండా.. మైగాడ్.. నీకు నోబుల్ ప్రైజు ఇయ్యాలి..'' ఆనందంతో గంతులేసినంత పనిచేశాను.

''ష్... నోర్ముయ్...'' అన్నాడు కోపంగా.

బిత్తరపోయాను.. ఆ తర్వాత చిన్నబుచ్చుకున్నాను.


''ఈ ఘోరాలన్నీ అరికడతానని నేను చెప్పానా? అంత శక్తి నాకు ఏదీ?''

''మరి ఈ ఆవేదనకు దూరం అయ్యే మార్గం ఏదో..'' నసిగాను.

''అవును.. నా మనసులోంచి ఈ ఆవేదన దూరం చేసుకోగలను.. అందుకు మార్గం నేను కూడా మోసం చెయ్యడం నేర్చుకోవడమే..''

తుళ్ళిపడ్డాను. ఆశ్చర్యంతో నా కళ్ళు వెడల్పయ్యాయి. వాడికేసి తేరిపార చూశాను.

''అవును.. నేనుకూడా వాళ్ళలో ఒకడ్ని అయిపోతాను.. అప్పుడు వాళ్ళను విమర్శించే హక్కు నాకు



వుండదు. కనుక ఈ ఆలోచనలు నాకు రావు. ఆ ఆలోచనలు నాకు రావు కనుక ఆవేదనా వుండదు.." అన్నాడు.

కొంచెం కొంచెంగా వాడు చెప్పింది అర్థ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాను.

"బోధపడలేదా?" అడిగేడు.

లేదన్నట్లు తల ఆడించాను.

"ఒక ఆఫీసులో ఒకడు తప్ప అందరూ లంచగొండులే అనుకో. ఆ లంచగొండుల్ని చూసి ఆ ఒక వ్యక్తి బాధపడతాడు. ఇతరుల తప్పు గుర్తిస్తాడు. ఆ తర్వాత అతను కూడా వాళ్ళతో కలిసిపోయాడనుకో. ఇతరుల తప్పు గుర్తింపడు. తనూ అదే తప్పు చేస్తున్నాడు కనుక.. ఇతరుల్ని విమర్శించే హక్కు కూడా పోగొట్టుకుంటాడు. తద్వారా అతని బాధ దూరం అవుతుంది".

అర్థం అయింది నాకు.

"నువ్వు మోసం చేస్తావన్నమాట.. ఏ రకంగా?"

"ఏదో రకంగా నాకు అవకాశం ఉన్న వాటిలో" అంటూ వుండగా వాడిదృష్టి కిరోసిన్ మీదకు మళ్ళింది. వెంటనే లేచి కిరోసిన్ డబ్బా తీసుకుని వెళ్ళి లోపల దాచేసి వచ్చాడు.

"ఏమిట్రా ఇది.. ఏమైంది నీకు?" అడిగేను. నన్ను ఏం మాట్లాడవద్దన్నట్లు సైగచేశాడు అప్పుడే ఒక డబ్బా పట్టుకుని వస్తున్న కస్టమర్‌ని చూస్తూ.

"కిరోసిన్ కావాలి.." అన్నాడు అతను.

"లేదు..అయిపోయింది.." అన్నాడు ఆదిశేషుడు.

"చాలా అవసరం.. ఎలాగైనా చూడండిసార్.. అయిదు లీటర్లు కావాలి.." బ్రతిమాలుతున్నాడు అతను.

తర్వాత ఆదిశేషుడు అతనితో నెమ్మదిగా ఏదో అన్నాడు. నాకు వినపడలేదు. అతని చేతిలో డబ్బా అందుకుని లోపలకు వెళ్ళి దాన్ని నింపి తీసుకువచ్చాడు.

తర్వాత డబ్బులు తీసుకున్నాడు.

"చూశావా.. లీటరుకి రూపాయి చొప్పున ఎక్కువ తీసుకున్నాను.." అన్నాడు వాడు గర్వంగా తల ఎగరేస్తూ.

వాడు అలా చెయ్యడం నాకెందుకో నచ్చలేదు. అదే అన్నాను.

"సోర్మయ్.." అన్నాడు

"ఇంతసేపూ పెద్ద లెక్చర్ ఇచ్చావు.. ఇప్పుడు నువ్వే.."

"చెప్పాను కదా.. నాలోని ఆవేదన దూరం చేసుకునే మార్గం ఇదొక్కటే.. అందుకే అలా చేస్తున్నాను. చేస్తాను. ఇప్పుడు ప్రపంచంలో ఎన్నిరకాల అవకతవకలు జరిగినా నాకు బాధలేదు. నా పద్ధతి మిగతా వాళ్ళకు నచ్చుతుందో లేదో నాకు తెలియదు. వాళ్ళకు నచ్చినా నచ్చకపోయినా నాకు అనవసరం. నేను బ్రతికేది నాకోసమే కానీ ఇతరుల కోసం కాదుకదా.."

వాడిమీద కోపం వచ్చింది. వాడితో వాదించే ఓపిక లేదు. అందుకే నా కోపం ప్రదర్శించేందుకు విసురుగా లేచి అడుగులు వేశాను.

"వెళ్ళిపోతున్నావా?" అన్నాడు.

అవునన్నాను.

"మొన్న కిరోసిన్ కావాలన్నావు కదూ.." అడిగేడు..

"అవును.."



ఆజ్ఞ

గుళ్ళోకి వెడుతున్న రేవంత్‌ను
ఆపాడు గేటు వద్ద ఉన్న జవాను.
"సార్! చెప్పులు విప్పి
వెళ్ళండి"
"నాకసలు చెప్పులే లేవు
కదయ్యా?"
"అయితే కొనుక్కొనివచ్చి,
ఇక్కడ విప్పి వెళ్లండి! చెప్పులు
విప్పినవాళ్ళనే గుళ్ళోకి పంపమని
దేవాలయాధికారి ఆజ్ఞ"

—జోకర్ (హైదరాబాద్)

"స్టాకులేదు నాదగ్గర.. సారీ.." అన్నాడు.

"ఫర్వాలేదు.. ఏదోరకంగా మేనేజ్ చేసుకుంటాను. . అంతేగాని లీటరుకు రూపాయి ఎక్కువ ఇచ్చి నీదగ్గర కొనేంత ఓపిక లేదు.." అంటూ అక్కడినుండి వచ్చేశాను.

✱


*"I am a self employed Electronic Technician running my own Unit thanks to the thorough training I gained from The INSTITUTE OF ELECTRONICS Madras"*

– S.M. Abdul Khader



**S.M. Abdul Khader**
Proprietor

**NEWTRONICS**
43-A Nungambakkam High Rd. Madras 34

*Join Today*

**and carve out a bright career in Electronics.**

COURSES OFFERED

- VCR, TV (Colour & black and white)
- Radio Transistor Tape Recorder
- Refrigeration Airconditioning
- Video camera servicing
- Video Coverage

New Batches Start on 10th of Every Month.

Chhaya/1E/723

For further details contact:

**Institute of Electronics**

No. 10 Ritchie Street (Radio Market) Mount Road Madras 600 002
Bus Stop. Hindu Office Simpson Phone. 568871